## Hearty Greetings For a Happy & Prosperous "UGADI"

BHARGAVI AUTOMOBILES
FOR BEST SERVICE

*Purchase the most Luxurious Esteem and carry our fabulous golden offer*

**Hurry Up Now**

MARUTI

*Vehicles available ready stock or against Booking*

## Attractive finance Scheme available for all Models

No Opposition to this leaders



ESTEEM

Brain Child of a World leader in Small Car Technology



800 CC CAR

New Omni Travels in Space



OMNI

The King Born to lead!



GYPSY KING


## PURCHASE BEFORE 31-03-'98 GET THE DEPRECIATION BENEFIT FOR ALL VEHICLES

Inspiring the World



ZEN

Affordable Luxury. Now with added perks



1000 CC CAR

**Computerised equipment:**

1. Wheel Aligner 2. Engine Analyser
3. Gas Analyser 4. Wheel Balancer

Avail our Free Servicing Camp on 28th, 30th & 31st March.

*KONDA BALARAMI REDDY*
Managing Director

**Note:-** Change of Telephone Numbers given below effective after 01-04-98. Ph: (O) 333335; 333336; 333337; 333338. Fax :(0861) 333339, (R)333332, 333334.

1. Show Room: one of the Indias best. 2. Work Shop: Sophisticated computerised equipment; mechanics trained by Maruti - for excellent services for your vehicles. 3. Spare Parts: Genuine spare parts available at all times. 4. Accessories available.

Contact:

# BHARGAVI AUTOMOBILES PVT. LTD.

Authorised Maruti Dealers for Sales, Service and Spares 25/11/97, Industrial Estate, A.K. Nagar, NELLORE - 524 004. (A.P.) Ph: (O)324250, 322313. Fax: 322304. (R)331369, 326226.

# అన్నమయ్యకు, రాములమ్మకు నందులు

అన్నమయ్య పాత్రధారి అక్కినేని నాగార్జునకు, రాములమ్మ పాత్ర పోషించిన విజయశాంతికి ఉత్తమనటన



రాములమ్మ పాత్రలో అదరగొట్టిన విజయశాంతి, అన్నమయ్య పాత్రలో జీవించిన అక్కినేని నాగార్జున ఉత్తమనటీ నటులుగా 1997వ సంవత్సరపు నంది అవార్డులు గెలుచు కున్నారు. ఉత్తమ చిత్రంగా అన్నమయ్య, ఉత్తమ దర్శకుడిగా రాఘవేంద్రరావు నంది అవార్డును చేజిక్కించుకున్నారు. ఉత్తమ ద్వితీయ చిత్రంగా కృష్ణవంశీ నిర్మించి, దర్శకత్వం వహించిన సిందూరం, తృతీయ చిత్రంగా తోడు, ఉత్తమ కుటుంబ చిత్రంగా మా నాన్నకి పెళ్లి చిత్రం నంది అవార్డులు గెలుచుకున్నాయి.

భక్తి పారవశ్య ప్రభావ ప్రకటనలో అక్కినేని నాగేశ్వరరావు వారసుడిగా అన్నమయ్య పాత్రధారి నాగార్జున అందరిచేత సెహభాష్ అనిపించు కున్నారు. పౌరాణిక చిత్రంలో యవ్వనం నుండి వృద్ధాప్య దశల వరకు శారీరకంగా హావ భావ ప్రకటన, వాచికంలో నాగార్జున పరిణతి ప్రదర్శించి నంది అవార్డుకు అర్హుడయ్యాడు. అలాగే 'నీకాల్మొక్త బాంచన్' అంటూ ఏమీ తెలియని అమాయకపు దశ నుండి ఖబడ్దార్ అనే క్రౌర్య దశకు ఎదిగిన రాములమ్మ పాత్రలో విజయశాంతి చూపిన హావ భావ ప్రకటన ఉత్తమనటిగా ఆమె ఎంపికకు కారణమైంది. ఉగాది పండగ రోజున హైదరాబాద్‌లో నంది విజేతలకు బహుమతుల ప్రదానం జరుగుతుంది.

* * *

# సౌందర్యకు కమల్ ముద్దు

కమల్ నటించే ప్రతి చిత్రంలోనూ హీరోయిన్‌ను ఏదో ఒక సీన్‌లో ముద్దు పెట్టుకుంటాడట కదా? "లవ్వండి - నవ్వండి" చిత్రంలో నాకూ ఆ యోగం పట్టింది, అంటూ సౌందర్య. ఈ విషయం తెలిసి రంభ "ఇటుపైన నువ్వు తమిళ చిత్రాలలో బాగా బిజీ అయిపోతావు చూసుకో" అంటూ అభినందించింది, అంది సౌందర్య.

## అంతఃపురం

కృష్ణవంశీ దర్శకత్వంలో త్వరలోనే ప్రారంభమయ్యే "అంతఃపురం" చిత్రంలో జగపతిబాబు, సాయికుమార్, సౌందర్య ప్రధాన పాత్రధారులు.

## గీతచిత్ర ఇంటర్నేషనల్

మే 1న మొదలవుతుంది, అన్నారు కె. రాఘవేంద్ర రావు. ఈయన దర్శకత్వం వహించే గీతాచిత్ర ఇంటర్నేషనల్ వారి చిత్రంలో జగపతిబాబు సరసన దేవయాని నాయిక. కథ భూపతిరాజా, సంగీతం కోటి.

## పాత తరహా చిత్రం మాయామహల్

దాదాపు 200 శతాబ్దాల క్రితం తనకు మృత్యువే లేకుండా ఒక కపాల మాంత్రికుడు వరం పొంది, వనితలపై అత్యాచారాలు చేయసాగాడు. అతని దుర్మార్గాలను నిర్మూలించడానికి ఒక సాధువు తన తపోబలంతో ఓ త్రిశూలాన్ని సృష్టించాడు. దాంతో అమావాస్య ఆదివారం నాడు కపాల మాంత్రికుని తల, మొండెం వేరు చేసి విడివిడిగా పాతిపెట్టాడు. చాలా ఏళ్ల తర్వాత రంగనాథ్ ఒక ఎస్టేట్‌నుకొని, అక్కడ మాయామహల్ హాలిడే రిసార్ట్‌ను కట్టే ప్రయత్నంలో తవ్వకాలు సాగించినప్పుడు మాంత్రికుడి తల, మొండెం బయట పడ్డాయి. అవి రెండూ తిరిగి అతుక్కొని కపాల మాంత్రికుడు భీభత్సం సృష్టిస్తాడు. ఆదివారం అమావాస్యనాడు అతని గతంలో లాగే రంగనాథ్ కొడుకు ఆలీని సంహరించడంతో చిత్రం ముగుస్తుంది, అన్నారు ఎస్.ఎం. అనిల్. ఈయన దర్శకత్వం వహించిన "మాయామహల్" చిత్రంలో ఆలీ, రాహుల్, ప్రఖ్య, రంగనాథ్, చిట్టిబాబు, మాడా, టి. సునీల్, అలెక్స్, రేవంత్, శివకుమార్ గౌడ్, జి.ఎం. కృష్ణ, నవీన, ఆషా, అత్తిలి లక్ష్మి పాల్గొన్నారు. కథ, పాటలు మొక్కపాటి ఆంజనేయ శాస్త్రి, మాటలు నడిమింటి నరసింగారావు, సంగీతం భాస్కర్. ఈ

తొరవ 8వ పేజీలో

# మాస్‌మసాలా చిత్రం నాగశక్తి

నాగుపాములు, నాగమణులు, నాగకన్యలు వీరికి సంబంధించిన మహిమల మీద మూఢ నమ్మకాల మీద ఇది వరకు ఎన్నో చిత్రాలు వచ్చాయి. ఆ బాటనే ఇప్పుడు వి.బి.ఎల్.వి. ప్రసాద్ తన దర్శకత్వంలో "నాగశక్తి"ని నడిపించాడు. గతంలో వచ్చిన నాగమహిమల చిత్రాల్లా కాకుండా ఈ చిత్రం కథ కొత్త పంథాలో పటుత్వంగా సాగింది. దానం వెంకటరావు అటు నాగదేవతల మహిమలను, ఇటు ఈనాటి దుష్టశక్తుల దురాగతాలను మిళితంచేసి కథను కూర్చారు. కథను మంచి మలుపులు త్రిప్పారు. స్మగ్లరు, హంతకుడు అయిన తండ్రినే కాటువేసి హతమార్చేందుకు అతని కూతురు నాగకన్యగా పూనుకోవటం కథకు మంచి ఆయువుపట్టు, కథ ముగింపు కూడా చక్కగా అమరింది. తల్లి మంగళ సూత్రం తెంచను ఇష్టపడక నాగకన్య తానే చనిపోతుంది. తండ్రిలో పరివర్తన కలుగుతుంది. దానం వెంకటరావు సంభాషణలు కూడా ఇంపుగా, సొంపుగా, ఆకర్షణీయంగా వ్రాశారు. దర్శకుడు కథనాన్ని పలురకాల మలుపులతో మలచి అన్ని రకాల ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా కష్టపడ్డాడు. ఆస్తికుడుగా పుస్తు నాగకన్య తండ్రి నాస్తికుడుగా ఎందుకు మారాడు, స్మగ్లరుగా, హంతకుడుగా ఎలా తీరాడు, మరలా ఆస్తికుడుగా ఎందుకు అవుతాడు, ఈ విషయాలనూ మాంత్రికుడు తన మంత్రశక్తితో నాగుపాములను పట్టటం, నాగుపాము, ముంగిస పోరాటం, నాగకన్య తన తండ్రిని ఇతర దుష్టులను హతమార్చే కార్యక్రమం, స్మగ్లర్లు కోట్ల విలువ చేసే నాగమణిని ఎత్తుకపోయేందుకు పన్నిన పథకం వీటన్నిటినీ చాలా ఆసక్తికరంగా చూపాడు

**చిత్రసమీక్ష**

◆ ◆ ◆

**గృద్దలూరు గోపాలరావు**

దర్శకుడు. ఛీతికొలిపే ఫైట్లను కూడా చేర్చాడు. సీతారామ శాస్త్రి, సాహితి వ్రాసిన పాటలకు వందేమాతరం శ్రీనివాస్ సంగీతం కూర్చాడు. సంగీతం వినసొంపుగానే వుంది కాని, ఎప్పుడో ఎక్కడో ఇదివరకు విన్నట్లనిపిస్తుంది.

"నాలో ఏదో తీరని కోరిక చెలరేగె ఎదలో తాపం రేగి ఒకటే తపనాయె" - అని సాహితి వ్రాసిన ఈ పాటకు ప్రియుని ప్రియురాలైన నాగకన్య (రక్ష), నాగరాజు (పృథ్వీరాజ్)ల మీద, నృత్య దర్శకుడు నల్ల శీను చక్కని నృత్యరూపం కల్పించాడు. గతంలో "ఖైదీ" చిత్రంలో వచ్చిన "రగులుతోంది మొగలి పొద" పాట సంగీతపు వాసన, ఆ నృత్య కదలికల జాడలు, నీడలు ఈ నృత్యరూపంలో కనిపిస్తాయి. అనుకరణే అయినా ఈ నాగకన్య నృత్యరూపం రసమయంగా వుంది. నాగేంద్ర కుమార్ కెమెరా ఈ నృత్యాన్ని కళాత్మకం చేసింది. ఫొటోగ్రఫీలో చాలావరకు కంప్యూటర్ గ్రాఫిక్స్ ఉపయోగించటం వల్ల చిత్రం స్వరూప స్వభావాల్లో సాంకేతిక విలువలను అలంకరించుకుంది.

ఇక కథలోకి వస్తే పాము పడగ నీడన పండుకొని వున్న ఒక పసిపాపను, సంతానానికి నోచుకోని ఒకతను (కాంతారావు) పెంచుకుంటాడు. ఆ పాప నాగలక్ష్మిగా (రంజిత) పెరుగుతుంది. ఎంతకాలానికీ, నాగలక్ష్మికి పెళ్లికాదు. తండ్రికి గుండెజబ్బు రావటంతో వైద్యపరీక్ష నిమిత్తం బస్తీకి వెళ్లి నాగలక్ష్మి తన తండ్రితో ఒక హోటల్లో బస చేస్తుంది. పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ నాగలక్ష్మిని బలాత్కరిస్తాడు. ధనుష్ (అరుణ్ పాండ్యన్)

తొరవ 8వ పేజీలో

అంతర్జాతీయ స్థాయి గల సంస్థ నుండి ప్రపంచ స్థాయి నాణ్యత

ప్రియా సిమెంట్

సిమెంట్ రంగంలో రారాజు

ISO 9002 COMPANY

ప్రియదర్శిని సిమెంట్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పత్తి

